Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# సంఘసంస్కరణ నేపథ్య కథలు

డా॥ జి. పద్మప్రియ
తెలుగు అధ్యాపకురాలు
“PRR&VS GOVT College,
Vidavaluru SPSR Nellore Dist
సెల్: 9494541204

**వ్యాస సంగ్రహం :** కారణం లేనిదే కార్యం లేదనేది నానుడి. నిజమే. అంతా సజావుగా సాగుతుంటే విద్వేషాలు, సంఘర్షణలు, యుద్ధాలు ఇవన్నీ ఎందుకు వస్తాయి?మనిషి పుట్టినప్పటినుంచి సంఘర్షణ కూడా పుట్టిందనిపిస్తుంది. తిండికోసం సంఘర్షణ ఉందంటాడు డార్విన్. నిజమే. మనిషికి కోరికలు అనంతం కదా. ఒకదాని తర్వాత మరొకటి పుడుతూనే ఉంటాయి. అవసరాలు తీరిన తర్వాత ఆధిపత్యానికి పోరు పుట్టి ఉంటుంది.

ప్రాచీన కాలం నుండి మన సమాజంలో స్త్రీ పైన విరుద్ధ దృక్పథాలున్నాయి. స్త్రీని శక్తి స్వరూపిణిగా దేవతగా తలపైన పెట్టుకొని పూజించే సమాజమే ఆడది అబల అని కాళ్ళతో అణచివేస్తుంది. మనువు స్త్రీ స్వాతంత్ర్యానికి అనర్హురాలు అంటూనే ఎచ్చట స్త్రీలు పూజింపబడరో అచ్చట దేవతలు నిలువలేరని విరుద్ధ ప్రకటనలు చేసినాడు. జానపదంలో స్త్రీ బాధలు నిక్కచిగా చూపించారనిపిస్తుంది. జానపదులు నీటికి, పంటలకు అధిదేవతగా కొలచిన స్త్రీని మళ్ళీ నీటిని నియంత్రించడానికి, పంటలను వృద్ధి చెయ్యడానికి ఆమెను బలి చేశారు. ఈ బలి ఆచారంలో పురుషుని స్వార్థం, సుఖాభిలాషయే స్పష్టమవుతుంది. ప్రకృతిలోని సహజసిద్ధమైన నీటికి, పంటలకు స్త్రీని బలిగా ఇవ్వటమే కాకుండా పురుషుడు తాను తయారు చేసిన వృత్తి పరికరాలకు, యంత్రాలకు కూడా స్త్రీని బలిగా ఇచ్చాడన్న విషయాన్ని విన్నపుడు మనసు కలిచివేయక తప్పదు.

ఆనాటి సాంఘిక పరిస్థితుల్లో బాల్య వివాహాలు, కన్యాశుల్కం, బహుభార్యత్వం, వితంతు వివాహాల నిషేధం, వేశ్యాలోలత్వం, అవిద్య వంటి ఎన్నో ఇబ్బందులు, మూఢనమ్మకాలు ప్రతిచోట కనిపిస్తూనే ఉండేవి. సంఘసంస్కరణాభిలాషుల వల్ల స్త్రీలు నాలుగు గోడల మధ్య నుండి బయటికొచ్చి ప్రపంచాన్ని కొత్త కోణంలో చూడడం చేసారు. స్త్రీ విద్య, స్త్రీ జనోద్ధరణకోసం స్త్రీపురుషులు ఇద్దరూ కృషిచేశారు. దానివల్లే స్త్రీలు కలం పట్టారు. వారు చదవడం వల్ల వారి ఆలోచనా దృక్పథంలో మార్పు కలిగింది. భావాలు పరిపక్వం అవుతూ పదును తేలడం మొదలెట్టాయి. ఆ ప్రభావంతోనే రచయిత్రులు స్త్రీ విద్య వైపు మొగ్గు చూపడం, పురుషాధిపత్యాన్ని నిరసించడం, మూఢనమ్మకాలని వదిలేయడం అభ్యుదయ పంథాలో నడవడం మనకు కనిపిస్తుంది. చదువుకున్న స్త్రీలు సాహితీలోకానికి కూడా వెలుగులు తెచ్చారు.

స్త్రీ విద్య, స్త్రీ జనోద్ధారణ వంటి సంస్కరణల తర్వాత నాలుగు గోడలమధ్య ఉన్న స్త్రీ సమస్యలు సామాజిక సమస్యలుగా మారాయి. అప్పటినుంచీ ఆ సమస్యల విముక్తికోసం, పరిష్కారంకోసం వ్యక్తుల పోరాటం సంఘపోరాటంగా మార్పు చెందింది. ఆ సంఘపోరాటం ఇంకా ఇంకా నేటికీ చేయాల్సి రావడం బాధాకరమే. ఆరోజు మొగుడనో, లేక మామనో అత్తనో కేవలం ఇంట్లో వారే ఎక్కువగా స్త్రీలను బాధించేవారు కనిపిస్తూ ఉండేవారు.

ఆరోజుల్లో స్త్రీవాద రచయిత్రిగా పేరుపొందిన భాస్కరమ్మ అనే రచయిత్రి తన కథ “ప్రభావతి”లో వింతతువు కు చేసే దుశ్చర్యలను ఎండకడుతుంది. ఆ కథలో ప్రభావతి పదేళ్ళ అమ్మాయి. ఆ ప్రభావతికి రజస్వల కాకముందే వివాహం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అవుతుంది.అపుడే బాలవితంతువుగా మారుతుంది. ఆమెకు వితంతువుకు జరిపే తంతును నిర్వహించబోతే ఆ ప్రభావతి ఇలా మాట్లాడుతుంది. “ఇతరులచే నింత మాటయైన పడుటకు సహింపదు. అట్టి బాలిక ఇప్పుడకారణముగా నిట్టి నిందావాక్యముల సహింపగలదా? ఇందు ‘తానొనర్చిన తప్పేమిగలదు?” [1] అంటుంది.

పదేళ్ళకే వితంతువైన ప్రభావతి రజస్వల అయ్యేనాటికి పత్రికలు పుస్తకాలు చదువుకుంటూ స్త్రీ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేయాలన్న చైతన్యాన్ని పొందింది.

భార్య పోయిన పురుషునికి ఏ శిక్ష లేకుండా పన్నెండు రోజులకే తిరిగి పెళ్లి పీటలెక్కిస్తారు. భర్త పోయిన స్త్రీకి పదవనాటి అవస్థ తలచుకుంటే ఎంతటి కఠిన హృదయానికైనా గుండె కరిగి నీరవుతుంది. పురుషులకక్కరలేని మార్పు స్త్రీలకెందుకు? అని స్త్రీ పట్ల ఉన్న దమననీతిని నిరసిస్తూ అవయవ నిర్మాణములో స్త్రీపురుషులకు భేదముండవచ్చు. మానసిక విషయాలలో ఇరువురు సమానులే అని అసమానతను, లింగ వివక్షతను ప్రశ్నించే కథలు అనేకం వచ్చాయి.

ఆనాటి సమాజంలో కీచకుల సంఖ్య అంతగా ఉన్నట్టు కనిపించేదికాదు. ఉన్నా బయటకు వచ్చేది కాదేమో కానీ ఆ కీచకులు నేటికి రక్తబీజుల్లా ఎక్కడ చూసినా కనపడుతున్నారు.

తండ్రి, అన్న, మామ, బావ, డాక్టర్లు, టీచర్లు, ముసలి ముతకా ఎవరైనా సరే...ఇలా వావివరుసలు కానీ పెద్ద చిన్నా తేడా లేకుండా ఎక్కడైనా ఆ కీచకులు ఎక్కువయ్యారు. వారినుంచీ స్త్రీ కాపాడడానికి పోరాటం చేయాల్సి వస్తుంది. అంటే సమస్య రూపుమార్చుకుంది. పురుషాహంకారం స్త్రీని ఎన్నోరకాలుగా హింసకు గురిచేస్తునే ఉంది. ఈ సమస్య కూలినాలి చేసుకునే స్త్రీల పట్ల మరింతగా కనిపిస్తుంది. వారు పొట్టకూటి కోసం పనికి వెళ్ళితే అక్కడ భూకామందులు, తోటి కర్మాచారుల నుంచి కూడా స్త్రీ మానిసికంగా, శారీరికంగా సమస్యల వలయంలోకి జారుకుంటోంది.

జానపద సాహిత్యంలో కథల కన్నా పాటలే ఎక్కువగా ఉన్నాయనిపిస్తాయి. వారి బతుకుబాటల్లోని కష్టాల కథలే ఆ పాటల్లోనూ వినిపిస్తాయి. ఏ ఇతివృత్తం తరిచిచూసినా స్త్రీల జీవితాల్లోని కష్టసుఖాలు, అనుభూతులే మనలను స్పర్శిస్తాయి. స్త్రీకి జరిగే అన్యాయాలు, అక్రమాలు, బ్రతుకు బాధలే ఆపాటలలో ప్రతిధ్వనిస్తుంటాయి.వారి ఆలోచనా విధానాలు సమాజంలోని ఎగుడు దిగుడును వేలెత్తి చూపుతాయి.

జానపద సాహిత్యంలోని స్త్రీ ఆనాడు ఎలా వివక్షకు గురైందో,ఎలా పురుషులచేతనే కాక తోటి మహిళలూ వారిని ఎలా ఇబ్బందికి గురిచేసారో కూడా మనకు కళ్ళకు కడుతుంది. అందుకే స్త్రీకి స్త్రీనే శత్రువు అన్ననానుడి వచ్చిందనిపిస్తుంది. జానపదమైనా, ఆధ్యాత్మికమైనా, సామాజికమైనా ఏ కథల్లో నైనా ఒక స్త్రీ కోణంలోంచి చూసినపుడు పురుషాధిపత్య సమాజం స్త్రీ జీవితాన్ని ఏ విధంగా అణచివేసిందో, స్త్రీల సమస్యలు ఏ విధంగా అపరిష్కృతంగా మిగిలి పోతున్నాయో తెలుస్తుంది.జానపద సాహిత్యంలో స్త్రీల ఆలోచనలు, అనుభవాలు, వారి అనుభూతులు ఏ అడ్డంకి లేకుండా కనిపిస్తాయి. స్త్రీలలో ఉన్న చైతన్యాన్ని కూడా పట్టి చూపుతాయి.

స్త్రీలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను వైవాహిక జీవితంలోను, సమాజంలోను, ఆడవాళ్ల అణచివేతకు గల మూలాల్ని రచయితలు స్త్రీవాదులు ఒక్కొక్కరు ఒక్కో తీరున అర్థం చేసుకుని, తమ కథల్లో ఆవిష్కరించారు.సమాజంలో సంస్కరణలకు తమవంతు తోడ్పాటును అందించారు. ఇంకా అందిస్తునే ఉన్నారు.

**కీలకపదాలు** : అతలాకుతలం, అపరిష్కృతం, నిర్వివాదాంశం...

**ఉపోద్ఘాతం:** మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలన్న వాళ్ళను పరిశీలిస్తే వాటికన్నా ఎక్కువ ఆధిపత్యధోరణికి, స్వార్థపుటాలోచనలకు మానవసంబందాలన్నీ అతలాకుతలం అవుతున్నాయనిపించకమానదు. స్వాతంత్ర్యానికన్న పూర్వం స్త్రీ ఇంట్లోనే ఉండేది. అప్పుడూ సమస్యలను ఎదుర్కొంది. కాకపోతే ఒంటిచేత్తోనే దానికి సాయం కనీసం అత్తనుంచీ, అమ్మ నుంచీ తోటి స్త్రీ నుంచీ కూడా ఆమెకు అందేది కాదు. కానీ నేడు సమాజం స్త్రీ సమస్యను సామాజిక సమస్యగా భావించింది. ఆ సమస్యా పరిష్కారానికి బాధపడే స్త్రీతో పాటు మేమున్నామని స్త్రీవాదులు, మానవతావాదులు ముందుకు వస్తున్నారు.

కానీ సమస్యల తీవ్రత మాత్రం అట్లానే ఉంటోంది. స్త్రీల అభ్యున్నతి కోసం పాటుపడిన భండారు అచ్చమాంబ స్త్రీల సమస్యలను చూపుతూ ఎన్నో కథలు వ్రాశారు. ఆమె స్త్రీ విద్య అంతగా లేని రోజుల్లోనే తాను చదువుకుని సాటి స్త్రీలను చదువుకోవడానికి వారిని చైతన్యవంతులను చేయదానికి ఎంతో కృషిచేశారనిపిస్తుంది. తమ్ముడు కొమర్రాజు లక్ష్మణరావు చదువుకుంటుంటే తనూ పక్కన చేరి చదువు నేర్చుకున్న అచ్చమాంబ 12 కథలు రాశారు. వ్యవహారిక భాషా ఉద్యమం ప్రారంభం కాక ముందే రాయడం వల్ల ఆవిడ కథలు గ్రాంధికంలోనే సాగాయి. కథల ఇతివృత్తం మాత్రం ఆధునికమయినదే.

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :9.014(2025); IC Value:5.16; ISI Value:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అచ్చమాంబ స్వయం కృషితో తెలుగు,మరాఠీ, హిందీ, బెంగాలీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకోవడమే కాకుండా చదువు విషయంలో తాను కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంది. ఆడవారిని ఇళ్ళలో కట్టు బానిసలుగా తయారుచేసే మగవాళ్ళను తన కథలద్వారా, ఉపన్యాసాల ద్వారా విమర్శించింది. 1903 జూన్ నెల హిందూ సుందరిలో అచ్చయిన కథ "దంపతుల ప్రధమ కలహం" లో భార్య పాత్ర .. "నేను పెండ్లాడిన భార్యను గాని దాసిని గాదు. వివాహమాదుట వలనను భర్తకు దాసినగుదునా ఏమి? గృహయజమనురాలిగా నెంచి, మన్నించి ప్రేమించవలయును గదా? అట్లు చేయక యిచ్చవచ్చిన పనులన్నియు నన్ను సేయమనిన నేను జేయుదునా ఏమి "[2] అని అనిపిస్తుంది.

అదే విధంగా "వివాహము కాగానే మేము గృహిణి పదమున కర్పూరాంధ్రమగుదుమే గాని కొన్న బానిసలము కాము. మా వంటి పత్నులు పురుషుల యహంభావమునెంత మాత్రమును సహింపజాలం"[3] అంటూ భార్యాభర్తల సంబంధంలో నెలకొన్న అసమానతల్ని మగవారి అహంభావాన్ని ఆమె నిష్కర్షగా తన అంతరంగాన్ని ఆవిష్కరిస్తుంది.

కనుపర్తి వరలక్ష్మమ్మ ప్రముఖ సంఘసేవా తత్పరురాలూ, రచయిత్రి. స్త్రీలని విద్యావంతులని చేయడానికీ, విజ్ఞానవంతులని చేయడానికీ బాపట్లలో స్త్రీహితైషిణీ మండలి స్థాపించారు. స్త్రీలు ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రోత్సహించిన ఆదర్శ మహిళ. ఆమె సామాజిక విలువలూ, వ్యక్తిత్వం కొంతవరకూ ఆమె రచనల్లో వ్యక్తమవుతాయి. కనుపర్తి వరలక్ష్మమ్మ ప్రముఖ మాసపత్రిక గృహలక్ష్మిలో 1929 నుంచి 1934 వరకు ధారావాహికంగా శారదలేఖలు అన్న శీర్షకతో అనేక సమస్యలు చర్చిస్తూ రాసారు. తరువాత శారదలేఖలు అన్న పేరుతో పుస్తకంగా ప్రచురించేరు. ఆధునిక భావాలు గల శారద పాత్ర ద్వారా స్త్రీలని చైతన్యవంతం చేయడానికి దోహదం చేసేయి.ఆ కథలు ఆనాటి సాంఘిక, కాల పరిస్థితికి చిహ్నాలుగా కనిపిస్తాయి.

కనుపర్తివరలక్ష్మమ్మతో పాటు ఇంకా కొటికలపూడి సీతమ్మ, రాణీ చిన్నమ్మారావు, కందుకూరి రాజ్యలక్ష్మి, బుర్రా సూరమాంబ, వేమూరి శారదాంబ, వెన్నెలగంటి హనుమాయమ్మ, సీరము సుభద్రయాంబ, అవధూత జ్ఞానమాంబ, కల్లూరి విశాలాక్షమ్మ, పులుగుర్త లక్ష్మీనరసమాంబ, జూలూరి తులసమ్మ, కాంచనపల్లి కనకాంబ, గుడిపూడి ఇందుమతి, చిల్కపాటి సీతాంబ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, పొణకా కనకమ్మ, చేబ్రోలు సరస్వతీదేవి, ఆత్మూరి అన్నపూర్ణమ్మ, తల్లాప్రగడ విశ్వసుందరమ్మ, చావలి బంగారమ్మ వంటి ఎందరో రచయిత్రులు తెలుగుసాహిత్య వైభవాన్ని చాటారు.

తొలి తరం రచయిత్రుల కలం కవాతుతో తెలుగు సాహిత్యంలో స్వర్ణయుగం ఆరంభమయిందని చెప్పవచ్చు. ఉత్తుంగ తరంగంలా తెలుగు సాహిత్యాన్ని స్త్రీలు సుసంపన్నం చేసారు. ఆనాటి రచయిత్రులందరూ గొప్పగొప్ప కథలను అంటే చరిత్రలో నిలిచిపోయేలా రచనలు చేశారు. దానివల్ల ఎంతోమంది స్త్రీలు ప్రభావితులయ్యారు. చైతన్యవంతులయ్యారు. విద్యనేర్వడమే కాదు ఉద్యోగినులు కూడా అయ్యారు. సమస్యలను ఎదుర్కొంటూ తమదైన సత్తాను చాటుకోవడం ప్రారంభించారు. అందుకే రచయిత్రులు కూడా అలాంటి పాత్రలనే తమ కథల్లో రూపించడం ప్రారంభించారు. 1960 నుండి 1980 వరకు రచయిత్రుల యుగమని చెప్పవచ్చు.

### స్త్రీలు – రచనలు:

ఒక పక్క మాలతీ చందూర్ ఆంధ్రప్రభలో ప్రమదావనం, మరొకపక్క రామలక్ష్మిగారి ప్రశ్నలు సమాధానాలు ఆంధ్రపత్రికలో స్త్రీ పాఠకలోకాన్ని మరింత పెంచింది. ఈ కాలంలోనే కృష్ణవేణి, పేకమేడలు, కూలినగోడలు, స్త్రీ, చదువుకున్న కమల, ఆకర్షణీయమయ్యాయి. ఇవే కాకుండా రంగనాయకమ్మగారి బలిపీఠం సాహితీలోకంలో సంచలనం కలిగించింది. జానకి విముక్తి పాఠకలోకంలో ఆలోచన రేకెత్తించింది. మరొక సంచలన రచయిత్రి యద్దనపూడి సులోచనరాణి. మరొక రచయిత్రి కోడూరి (అరికెపూడి) కౌసల్యాదేవి, వాసిరెడ్డి సీతాదేవి, ఐ.వి.ఎస్.అచ్యుతవల్లి,ద్వివేదుల విశాలాక్షి. పోల్కంపల్లి శాంతాదేవి, తురగా జానకీరాణి, ఇలా చెప్పుతూ పోతే మన స్థలాభావం తక్కువవౌతుంది.

అందరూ అప్పటిదాకా చీకటిలో మగ్గిపోయిన స్త్రీని వెలుగులోకంలోకి తీసుకునిరావడమే కాదు ఈ విశాలప్రపంచంలో స్త్రీ లేనిదే ఏదీ లేదని నొక్కి వక్కాణించారు. ఆనాటి స్త్రీ ఎలా తమ భావాలను పునరుద్ధరించుకున్నారో దుర్గాభాయి తన ""ధన్యనైతిని" (1929లో)అన్న కథలో ఇలా సాగుతుంది. బాలవితంతువైన శారదాబాయి సంప్రదాయాలను ధిక్కరించి పూనాకు వెళ్ళి చదువుకొని వచ్చి పాఠశాల స్థాపించి నడుపుతున్న చైతన్యశీలి.ఆమె తమ్ముడు శ్యామసుందరుడు సైమన్ కమీషన్ బహిష్కరణప్పటినుండి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొంటూ పాఠశాల నుండి బహిష్కరణకు, అన్న ఆగ్రహానికి గురై అక్క దగ్గరకు చేరతాడు. లీల ఇంకొక పాత్ర. లీలది జాతీయోద్యమ చైతన్యశీల స్వభావం. ఇంట్లో నూలు వడకటం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

జాతీయోద్యమ గీతాలు పాడటం ఆమెకు అలవాటైంది. లీల తండ్రి శ్రీనివాసరావు జబ్బుపడి మరణిస్తూ కూతురికి మాతృభూమిని మరువద్దు, భారతాంబ ఋణం తీర్చు అని సందేశమిచ్చాడు. ఆ తరువాత లీల తల్లి మరణిస్తూ "చదువుల సరస్వతివై విద్యలేక దేశమన్న నెట్టిదియో యెరుంగక భర్తయున్నతాశయముల కెంతయు ఆటంకమును గల్గించు వృధా ప్రలాపముల యందే కాలమంతయు గడిపి అవిద్యాంధకారమందు మునిగి తేలుచున్న స్త్రీల నుద్ధరింపుము"[4] అని చెప్పింది. స్త్రీ విద్య కథలో స్త్రీలు తమ పనులైన తర్వాత కాలక్షేపం కబుర్లతో కాలాన్నివృధా చేయకుండా చదువుకు వినియోగించాలని భండారు అచ్చమాంబ చెప్పిన విషయమే ఈ కథలో దుర్గాబాయ్ తల్లిపాత్రతో చెప్పించిందనిపిస్తుంది. శారదాబాయి లీలను చేరదీస్తుంది. లీల, శ్యామసుందరుల మధ్య అనురాగం పెరుగుతుంది. శారదాబాయి జబ్బు పడ్డప్పుడు లీలా శ్యామసుందరులు పాఠశాల నిర్వహణ బాధ్యతను తీసుకున్నారు. తన ఆశయాన్ని ముందుకు తీసుకొనిపోగల యువతరం తయారుకావటం శారదాబాయికి చాలా తృప్తినిచ్చింది. నేటికి నేను"ధన్యనైతిని" [5] అన్న ఆమె ఆఖరి మాటలో ఆ తృప్తే వ్యక్తమవుతుంది.

అప్పటిదాకా స్త్రీ ఎంతటి క్షోభఅనుభవిస్తూ ఉందో దాన్నుంచి ఎలా బైటికి రావాలో చెప్పే కథలు వచ్చాయి. వాటిని విని, చదివి స్త్రీలు చైతన్యవంతులు అయ్యారనుకొనులోగా ప్రపంచం మారింది. దానితోపాటు స్త్రీలు మారారు. అన్నిరంగాల్లోకి స్త్రీలుదూసుకెళ్ళారు. అపుడే ఉమ్మడికాపురాలు కూడా చిన్నకాపురాలుగా మారాయి. 'చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం' అంటూ భార్యాభర్తలు వారిపిల్లలతో సంసారాలు వెల్లువలా వచ్చాయి.

అంతే అప్పుడూ తిరిగి స్త్రీ మానసిక హింసకు గురైంది. కోడలు పాత్రలోని స్త్రీ కష్టాలు కరిగించేలోపు అత్త పాత్రలో కన్నీళ్ళు ఉబకసాగాయి. వాటిని చెబుతూ కూడా రచయితలు మనసు కరిగే కథలను అల్లారు. శారదాఅశోకవర్ధన్ వ్రాసిన "జారిన మల్లెలు" దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఇందులో రామాయమ్మ వెంకట్రావు ఇద్దరూ భార్యాభర్తలు. రామాయమ్మ స్త్రీ హితైషిణి. మానవతావాది. అందరూ బాగుండాలని కోరుకునేది. ఆమెకు అల్లారుముద్దుగా పుట్టి పెరిగినవాడు హరీష్. హరీష్‌కు పెళ్ళిచేసి మనవలను ఎత్తుకోవాలనేది రామాయమ్మ కోరిక. కోడలిని కంటికి రెప్పలా చూసుకునేది. కానీ హరీష్ భార్య శ్రేష్ఠ. కొత్తచదువులు చదువుకున్న నేటి తరపు అమ్మాయి.రామాయమ్మ వెంకట్రావుల అప్యాయతానురాగాలు అర్థం చేసుకోలేక వారిని ఈసడించుకుంది. దాన్ని అర్థం మొదట అర్థం చేసుకున్నది వెంకట్రావు దాన్ని మెల్లగా రామాయమ్మకు చెప్పి శ్రేష్ఠ కోరుకున్న స్వేచ్ఛను ఇచ్చారు. వారు కానీ రామాయమ్మ మానసికంగా ఎంత క్షోభ అనుభవించిందో అక్షరాలలో అనుభవింపచేసింది శారదా అశోకవర్ధన్.

వెంకట్రావు రామాయమ్మకు, కోడలికి తెచ్చిన మల్లెలు కోడలి మాటలు విని దోసట ఉన్న మల్లెలను జార్చేస్తాడు. అపుడు రామాయమ్మ ఎందుకిలా జరిగింది అనుకుంటూ జారిన మల్లెలను ఏరుతూ ఉంటే "ఈ పువ్వులను ఏరేవు కానీ జారిపోతున్న నవ్వుల పువ్వులన్ని ఎలా ఏరుతావ్?"[6] అన్న ఒక్క వాక్యంతో శ్రేష్ఠ మనసును అంటే ఈకాలపు స్త్రీల మనోరథాన్ని ఆవిష్కరింపచేశారు.

ఆనాటి సంఘంలో వేశ్యావృత్తి కూడా స్త్రీలను అథఃపాతాళలోకానికి నెట్టివేస్తూ ఉండేది. ఆనాటి సంఘసంస్కర్తలు ఆ వేశ్యావృత్తిని వేళ్ళతో సహా పీకిపారేయాలని ఎంతో శ్రమించేవారు. రాజారామోహన్‌రాయ్ తన వదినకు జరిగిన సతీసహగమనాన్ని చూసి ఎలా దాన్ని రూపుమాపాలని నిర్ణయించుకుని సతీసహగమనం చట్టవిరుద్ధమనే చట్టం తెచ్చేదాకా శ్రమించాడో అలానే వేశ్యావృత్తిలో మగ్గిపోయే వారిదగ్గరకు వెళ్ళి వారిని ఆ వృత్తి ఎంత నీచమైందో చెబుతూ వారిని ఉద్ధరించడానికి వారికి బంగారు భవిష్యత్తు నివ్వడానికి ఎందరో సంస్కర్తలు శ్రమించేవారు.

ఆ వేశ్యావృత్తి లోటుపాట్లను తేటతెల్లం చేస్తూ ఎందరో రచయితలు కలం ఝళిపించారు. అటువంటి వారిలో కె.పి బాబు ఒకరు. ఆయన రచించిన "తిరుగబడిన యువతి" ఇప్పటికీ ఆలోచింపచేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ కథలో కనకాంగి ఒక వేశ్యామహిళకు పుట్టిన స్త్రీ. ఆమెను వాళ్ళ అమ్మ ఎంతో గారాబంగా పెంచుతుంది. రజస్వల అయ్యేవరకు చదివిస్తుంది కూడా. కానీ ఆ తరువాత తమ వృత్తిని చేపట్టమని చెబుతుంది. దానికి నిరాకరించిన కనకాంగిని అప్పటివరకు బంగారంలా చూసుకున్న మోహనాంగి అప్పటినుంచి నానాహింసల పాలు చేస్తుంది. అంతేకాక ఇంటినుంచి ఒక్క పైస కూడా ఇవ్వకుండా బయటకు గెంటేస్తుంది. అయినా "నేను సానిదాన్ని కాను సంసారినే అవుతాను"[7] అది ఎంత కష్టమైనా అని చెప్పి దానికోసమే చివరిదాకా ఆమాట మీదే నిలబడుతుంది. కానీ చివరకు తన కూతురు ద్వారా మింగలేని సత్యాన్ని విని హతాశురాలవుతుంది.

కానీ కనకాంగి భయపడకుండా తనకొచ్చిన చేతివృత్తులనే నమ్ముకుని సుమిత్ర అనే సంఘసేవికురాలి సాయంతో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

తన బతుకును బతుకుతూ ఉంటుంది. ఆమెను కృష్ణశాస్త్రి అనే సంప్రదాయ బ్రాహ్మణుని కుమారుడైన రాము ఆదర్శవివాహం చేసుకుంటాడు. తననుపెళ్ళి చేసుకుంటానని ముందుకు వచ్చిన రాముని చూసి ఎంతో భక్తిగౌరవాలతో నీరాజనాలు పలికితే రాము చెప్పిన మాట నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలనిపిస్తుంది. "...సినిమా డైలాగులు వల్లించొద్దు. నిజజీవితంలో నువ్వొక దురాచారం మీద దండెత్తి కట్టుబట్టలతో ఇల్లొలిది వచ్చేసి, ఒంటరిగా నీకాళ్ళ మీద నువ్వు నిలబడుతూ ఓ ఆదర్శ గృహిణివి కావాలనుకుంటున్నావు. అటువంటి నీకిప్పుడు తగిన చేయూఊత నివ్వకపోతే నీవంటి అనేకమందికి ఆశాభంగం కలిగించినట్టు అవుతుంది. ఇస్తే – ఎందరికో ఎంతో ధైర్యోత్సాహాలు కలిగించినట్లవుతుంది. అదే ఉద్దేశంతో నేనీ సాహసానికి పూనుకుంటున్నానంతే గానీ నేనేం మహాపురుషుడ్ని కాను – మహద్భాగ్యం కలిగించడానికి! పైగా, నాతో కాపురం చేయడం అంటే ముళ్ళ మీద ప్రయాణం చేయడమే కావచ్చు తెలుసా"[8] అన్నాడు. అట్లాంటి వారిద్దరూ ఒకటవుతారు. వారి కాపురం కూడా నిత్యకల్యాణం పచ్చతోరణంగా సాగిపోతుంది.

రాము పెళ్ళిని చూసి అతని తండ్రి ఆస్తి ఇవ్వకుండా బయటకు నెట్టివేస్తాడు. రాము పరిస్థితులకు భయపడకుండా తన స్నేహితుడైన సంఘసంస్కర్త అయిన కిరీటి తనకున్న ప్రెస్ నడిపే బాధ్యతలను రాముకిస్తాడు. రాము ప్రజలను చైతన్యవంతులనే చేసే రచనలతోను పత్రికను అభ్యుదయ, అభివృద్ధి పథంలోకి నడిపిస్తూ కాలం గడుపుతున్నాడు.

కాలం మారుతుంది. కనకాంగి తల్లి కాలం చేస్తుంది. ఆమెకున్న ఆస్తిని తన కూతురి పేర రాసి ఆమె చనిపోతుంది. రాము తండ్రి కూడా తన కొడుకు చేస్తున్న పనిని అర్థంచేసుకుంటాడు. కానీ చేయూత నివ్వలేకపోయానని బాధపడుతూ తన ఆస్తిపాస్తులను తల్లిని రాముకిస్తూ కళ్ళు మూస్తాడు. అలా వారిద్దరూ కాలం గడుపుతూ ఉండగా వారికి విజయలక్ష్మి అనే కూతురు పుడుతుంది. వారిద్దరూ విజయలక్ష్మిని అల్లారుముద్దుగా చూస్తూ ఆమెను చదివిస్తూ ఉంటారు. కానీ ఆ విజయలక్ష్మి తల్లిదండ్రుల ఆదర్శాలను అందిపుచ్చుకోకుండా ఐశ్వర్యాలకు దాసోహం అంటూ అడ్డదారులు తొక్కుతుంది.

ఒక సినిమా ప్రొడ్యూసర్ దగ్గరకు వెళ్లి తనను తాను అర్పించుకుంటూ సినిమాలో విజయావకాశాలకోసం ప్రాకులాడుతుంది. అక్కడికి కిరీటి వెళ్తాడు. విజయలక్ష్మి పరిస్థితిని చూసి కొయ్యబారిపోతాడు. కనకాంగి దేనిని పోగొట్టుకోవడం కోసం ప్రాకులాడిందో ఇప్పుడు ఆమె కూతురు దేనిని కోరుతుందో చూసి మనసు ద్రవించిపోగా ఆ విజయలక్ష్మికి నిజ పరిస్థితులను వివరిస్తాడు. అయినా ఆమెలో చలనం లేకపోవడం చూసి అసలు విషయం ఇలా చెప్తాడు. "ముఖ్యంగా చెప్పాల్సిందొకటుందమ్మాయ్.! మీ అమ్మ ఏ సిరిసంపదలను లెక్క చేయకుండా ఏ దురాచారం పైనైతే తిరుగుబాటు చేసిందో – అదే సిరిసంపదల మీద మోజుతో ఆ దురాచారం లోకే నీవు తిరుగబడిపోయావు! ఈ తేడా గుర్తించనంతవరకూ నీకు– నీవంటి వారెవరికైనా కూడా సుఖశాంతులుండవనుకో!" అంటూనే బయటకు విసవిసా వెళ్ళిపోయాడు.

ఆయనకు గొప్ప విందు చేసి తన ఘనత ప్రదర్శించాలనుకున్న విజయలక్ష్మి అట్టే నిలబడిపోయింది అచేతనంగా... అంటూ కథను కె.పి. బాబు ముగిస్తారు.

ఇలాంటి సంఘదురాచారాలను ఎందరో రూపుమాపాలని కృషిచేశారు. రచయితలూ వారిపంథాలో ఈ దురాచారాల నిర్మూలనకు కృషిచేశారు. 1962లో కథానవలా రచన ప్రారంభించి నేటితరం వరకు "కాదేదీ కథకు అనర్హం" సుమారు 300 కథలు, 20 వరకు నవలలు రచించిన రచయిత్రి డి.కామేశ్వరీదేవి. అగ్నిపరీక్షవంటి నవలలే కాక 'కొత్త మలుపు' వంటి అద్భుతమైన నవల రాసి పురుషుడు మోసం చేసి అనుభవించి పెళ్ళిని దాటవేసిన వ్యక్తికి కోర్టుకు తీసికెళ్లి అబలగాకాక సబలగా కోర్టులో నెగ్గిన నాయిక పాత్రను సృష్టించిన సీతల రచించిన డి.కామేశ్వరి ఒకరు

మరొక కథ కనుపర్తి వరలక్ష్మమ్మ కథ ఒకటి 'అత్తగారి అసహనం' దీన్ని చదివినపుడు ఇప్పటి కాలంలోని సమస్యను ఊహించి అప్పుడు రాశారా లేక అప్పుడూ ఇలాంటి సమస్యలున్నాయా అన్న అనుమానం వస్తుంది.

అత్తగారి అసహనంలో కొడుకుకు ఐదేళ్ళు ఉన్నపుడు వితంతువు అయిన అమ్మ నేడు అత్తగారు పాత్రను వహిస్తారు. కూతురుకి పెళ్ళి చేసి వారు సంతోషంగా కాపురం చేసుకుంటూ ఉంటే ఆమె సంతోషించే అమ్మగా కనిపిస్తుంది. కానీ కొడుకు తాను కోరుకున్న అమ్మాయిని వివాహం చేసుకుంటాననంటే కాదంటుంది. తన అన్నకూతురిని చేసుకోమని చెప్తుంది. కానీ కొడుకు కాదని పట్టుబట్టి కలెక్టరు కూతురు జానకిని చేసుకుంటాడు. జానకి చదువుకున్న పడతి. ఆమె తల్లిదండ్రులు కూడా చదువుకున్నవారు. సంస్కారం నేర్చినవారు. కానీ అత్తగారికి అవన్నీ అసహనాన్ని కలుగచేస్తాయి. జానకి వీణ వాయిస్తానంటే సానివాళ్లు పాడుకుంటారు. సంసారులు కాదని అడ్డు చెప్తుంది. కాఫీ తాగే అలవాటును నిరసిస్తుంది. పనీ పాటలు నేర్పించలేదని జానకి తల్లిని తండ్రిని నిరంతరం అసహించుకుంటూ చీదరింపులకు గురిచేస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

కట్నాలు అడిగి మరీ తీసుకుని పెళ్ళికి ఒప్పుకున్న తల్లి ఇపుడు జానకిని కష్టపెట్టడము కొడుకు సహించలేకపోతాడు. అట్లా అని అమ్మను వారించలేకపోతాడు. అమ్మ ఆలి ఇద్దరి మధ్య నలిగిపోతాడు. కానీ జానకి తెలివైనది. తన బాబాయికూతురు అత్తింట్లో ఎంత కష్టాలు పడుతుందో, తన స్నేహితురాలు ఎన్ని అవమానాలు సహిస్తుందో తెలుసుకుని బాధపడుతుంది. స్త్రీలందరూ మృదు స్వభావులు అంటారు కదా. కానీ ఈ అత్తల హృదయాలు మాత్రం ఎందుకు ఇంత కఠినమో అని చింతిస్తుంది. పనులు రాకపోయినా అత్త ఆరళ్ళు పెట్టినా సర్దుకుంటూ అన్నీ పనులు నేర్చుకుని మరీ చేస్తుంది. కోడలి పనులు బాగున్నాయని అత్తకు అనిపించినా తనను మెచ్చుకుంటూ తన తక్కువఅయిపోతానేమో అనుకుని కోడలిని ఎంతమాత్రం మెచ్చుకోదు. ఇట్లా సాగిన వీరి సంసారం చివరకు జానకి అమ్మగారింటికి పోయే దగ్గర మెలిక పడుతుంది. అత్త జానకి అమ్మ ఇంటికి వెళ్ళితే అక్కడ లేనిపోనివి నేర్చుకుని తనను తక్కువ చేస్తుందనుకుంటుంది. పైగా తనకు ఆసరాగా ఉన్న జానకి వెళ్ళిపోతే తాను తిరిగి పనులను చేసుకోలేకపోతాను అనుకుంటుంది.

ఏతావాతా ఆ జానకి పంపడం ఇష్టం లేక కొడుకు ఇష్టం మీద వదిలేస్తుంది. అత్త దౌర్జన్యం చూడలేక తన భర్త పడుతున్న మానసిక వ్యధను అర్థం చేసుకున్న జానకి పోనీ నేను మా అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళను అంటుంది. కానీ కొడుకు జానకికి కాస్తయినా సంతోషాన్ని ఇవ్వాలనుకుని జానకికి పుట్టింటికి పంపిస్తాడు. అపుడు తల్లి దాన్ని భరించలేకపోతుంది. కొడుకు మద్రాసు వెళ్ళగా చూచి పక్కయింటివాళ్ళకు యింటి తాళపు చెవి ఇచ్చి పూర్ణాయాత్రా స్పెషల్ ఎక్కుతుంది అనే ముగింపునిస్తారు రచయిత్రి. కానీ కొడుకు తన అమ్మలో ఇంత '...మొరటు కరకుదనం,కాఠిన్యమూ ఉన్నదని అనుకోలేదు. నా కపరిచితమైన యీ దుర్భావం కోడలు రాగానే బయల్పడ్డం ఆశ్చర్యంగా ఉన్నద"[9] ని అవాక్కవుతాడు.అలాంటి కొడుకు తన తల్లి పూర్ణాయాత్రా స్పెషల్‌కు వెళ్ళిందని తెలుసుకుని ... "నేను జానకిని పంపించానని వల్లమాలిన కోపం వచ్చింది. నన్ను చెడామడా తిట్టింది. పోనీ అనుకున్నాను. అంతటితో ఊరుకోరాదూ. కాదంటే అక్కయ్య గారి యింటికెళ్ళి రెండురోజులు ఉండిరారాదూ? అది కాదు యిదీ కాదు. నేను ఆఫీసు పనిమీద మద్రాసు వెళ్ళగా చూచి పక్కయింటి వాళ్ళకు యింటి తాళపు చెవి యిచ్చి పూర్ణాయాత్రా స్పెషల్ ఎక్కుతుందా? ఎంత అసహనం! అనుకుంటాడు.

మరొక రచయిత్రి తెన్నేటి హేమలత. పిన్నవయసులోనే రచనలు చేసి పాఠకలోకాన్ని ఆకట్టుకుని ప్రసిద్ధి వహించారు. వేశ్యావృత్తిపై రచనలు చేసిన మొదటి రచయిత్రి కూడా. ఆకాశవాణిలో ఎనౌన్సర్‌గా పని చేసి శిలాహృదయం వంటి నవలలే కాదు పాఠకలోకాన్ని ఆకట్టుకున్న మోహనవంశీ వంటి నవలలు ఊహాగానం వంటి (5 వాల్యూములు) రచించిన రచయిత్రి.

అత్తగారి కథలు వంటి హాస్య రచనలు చేసి ప్రసిద్ధి పొందిన హాస్యకథా ఏకైక రచయిత్రి శ్రీమతి భానుమతిగారు. స్త్రీవాదము రాకమునుపే స్త్రీవాద కథారచన చేసిన రచయిత్రి శ్రీమతి అబ్బూరి చాయాదేవి. "బొన్సాయ్"వంటి స్త్రీవాద కథలకు పెట్టింది పేరు చాయాదేవి. "ఆకాశంలో సగం"వంటి నవలలు "అయోని"వంటి కథానికలు రాసి స్త్రీవాద రచయిత్రిగా 1990ల్లో ప్రసిద్ధి పొందిన రచయిత్రి ఓల్గా. సాహితీరంగంలో ఓ సంచలనం కలిగించిన స్త్రీవాద రచయిత్రి. కొండేపూడి నిర్మల, ఘంటసాల నిర్మల, కుప్పిలి పద్మ, విమల,జయప్రభ మొదలైనవారు కవిత్వం, కథానికలు, కవితలు రచించి ఈ మార్గంలో నడిచి తమదైన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నారు.

**ముగింపు:** సంస్కరణవాదులు ఎంతమంది వచ్చినా, సంస్కరణలు ఎంతచేసినా మనిషిలో మార్పు రానిదే ఏ చట్టం అనుకున్న మార్పులను తీసుకురాలేదన్నది నిర్వివాదాంశం. ఇదే మనకు కథల్లో కనిపిస్తుంది. నిజాల్లో నిగ్గుతేల్చమని నిలదీస్తుంది. సాధుజంతువైన పిల్లిని కూడా నాలుగు గోడలమధ్య బంధించి కొడితే అది పులిలా తిరగబడుతుంది. తననుకొట్టేవారిపైకి పీకడానికి రక్కడానికి ఎదురుతిరుగుతుంది. అట్లానే స్త్రీలు కూడా వంటింట్లో ఉన్నంత కాలమూ ఉన్నారు. వారిని మానసికంగా, శారీరికంగా హింసించేవారు ఎక్కువైనప్పుడు వారు ఎదురుతిరిగారు. కానీ ఆ ఎదురుతిరిగినవారిని సమాజంలో కనిపించకుండే చేసే రాక్షసలు ఎక్కువైనపుడు సంస్కరణవాదులు బయలుదేరారు.

ఒక్కరుగా చేయలేనిది పదిమంది కలిస్తే చేయవచ్చు కదా. అందుకే సంస్కరణచేయాలనుకున్న వారు వారి వారి పంథాలో స్త్రీని రక్షించడానికి పూనుకున్నారు. స్త్రీ చీకటిలో మగ్గిపోవడానికి అవిద్యనే కారణమని ముందుగా గ్రహించారు. వారికి విద్య చాలా అవసరం అనిభావించారు. విద్యతోపాటు ఆర్థిక సౌలభ్యం ఉన్నపుడే స్త్రీ స్త్రీగా బతకగలదని అనుకున్నారు. వెంటనే స్త్రీ విద్యకోసం నడుం కట్టారు. ఆరోజుల్లోనే స్త్రీలు స్త్రీవాదులుగా మారారు. పురుషులు వారికి బాసటగా నిలిచారు. అమానుష చర్యలు చేసే నరమృగాలను వేటాడడం మొదలు పెట్టారు.

ఇట్లా అని కేవలం మనుషులపై పోరాటం అనుకోకండి. స్త్రీవాద సాహిత్యంలో వ్యక్తమ్కైన నిరసనగాని, అసహనం


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

గాని పురుషాధిక్య సమాజం మీదనే గాని, వ్యక్తులుగా పురుషుల మీద కాదనేది నిజం. వ్యక్తులుగా ఆడ మగ లో అన్నిరకాల మనస్తత్వాలున్న వాళ్ళూ ఉంటారు. వారి వారి ఆలోచనలనీ తద్వారా వారి జీవితాలనీ నిర్దేశించే భావజాలం ఏదైతే ఉందో దాని ప్రభావం దృష్ట్యానే మనం మన కాలంనాటి సమాజాన్ని అందులోని విలువల్ని అంచనావేసుకుని మంచి చెడును నిర్ణయించేస్తున్నామని అనుకుంటూ ఉంటాం.

అంతుపట్టని, ఆశ్చర్యం కలిగించే సంఘటనలు ఏవంటే... పూర్వం వంటింటికే పరిమితం అయ్యి బాహ్య ప్రపంచం లోకి తొంగిచూడడానికి కూడా వారికి అస్కారంలేని రోజుల్లో స్త్రీ కేవలం వండడం, వడ్డించడమే పరమావధిగా ఉన్నపుడు అత్తగారు ఇతర్లు వారిని హింసించి వారి వారి అవసరాలను తీర్చుకున్నారని మనలో చాలామంది ముఖతః వినే ఉంటారు. మరికొందరు కథల్లో వారి మానసిక క్షోభను తెలుసుకుని ఉంటారు.

కాని అపుడు హింసించి ఇల్లాలి నుంచి అవసరాలను తీర్చుకున్న వారు కనిపిస్తే నేటి కాలంలో ఇల్లాలే ఇంటికి దీపం అంటూ వారిని పొగిడి వారిచేత అవే పనులు ఇంకా చెప్పాలంటే ఇంకా ఎక్కువ పనులు చేయించుకుంటున్నారు. ఇలా పనిచేసే స్త్రీలు చదువుకోని వారేమో అని పొరపడకండి. చదువుకున్న వారూ కూడా పిల్లలు పుట్టిన తర్వాత వారి బాగోగులు చూడడానికి అని చేస్తున్న ఉద్యోగానికి విరమించుకుంటారు. ఆ తరువాత అట్లానే ఉండిపోతారు. కొంతమందే సుమా. కానీ వారిలో ఈ చదువుకున్న ఆలోచన్ల స్థానంలో పూర్వంకాలంలో ఆరళ్ళు పెట్టే స్త్రీల పోకడలు కనిపిస్తుంటాయి అదేమి చిత్రమో. అటువంటి వాటిని నిరసించాలి. వాటిని దూరం చేయాలి అంటూ ఉద్యోగమే చేయక్కర్లేదు కానీ ఎప్పటికప్పుడూ సాహిత్యాన్ని నెమరువేస్తూ ఉండాలి. ఇప్పుడు వచ్చే కథనైనా కవితలనైనా, వ్యాసాలనైనా చదివి తీరాలి. చదువు అనేదాన్ని వదిలిపెడితే తిరిగి మనుషులు వారి మనసులు మారుతాయేమో అన్న అనుమానం కొన్ని కథలు చూసినపుడు అప్పుడప్పుడూ కలుగుతుంటుంది.

ఈ మధ్యనే ఓ కథ చదివాను. ఆ కథపేరు మరిచాను. ఆ కథలో ఇంజనీరు చదువుకున్న అమ్మాయి పెళ్ళి అయిన తరువాత తనకు అంతగా అవసరం లేని ఉద్యోగం చేయడమెందుకు? అది మరొకరి అవసరాన్ని తీర్చవచ్చు అని ఉద్యోగం మానేస్తుంది. అంతవరకు బానేఉంది. కానీ ఆ తరువాత తానే కుటుంబానికి ఊతం అనుకుని అత్తగారికి కాళ్ళుపట్టడం దగ్గరనుంచి కూరలు తేవడం ఇంట్లో సరకులు తేవడం, భర్త , పిల్లలను వారి వారి పనులను చేసుకోవడం కూడా మాన్పించేసి అన్నీ తానై చేస్తుంటుంది. అలా జరిగే కాలంలో ఆమెకు కూడా కోడలు వస్తుంది. ఆ వచ్చిన కోడలు తన ఉనికికి ప్రమాదం అని ఊహిస్తుంది. తనను ఇంట్లో లేకుండా చేస్తుందేమో అని అనుమానపడ్తుంది. కేవలం అనుమానమే కాకుండా రోజురోజుకీ ఆ కోడల్ని తన చెప్పుచేతల్లో ఉంచుకుంటే మంచిదేమో అన్నదానికి వచ్చేస్తుంది.

దాన్నే అమలు పరచడానికి ప్రయత్నిస్తుంది. కానీ ఆ కోడలికి ఈ అత్తగారి అతి సేవలు ఇష్టం ఉండవు.అట్లా అని ఆ కోడలు దాష్టీకం చూపించే బుద్ధి ఉన్నస్త్రీ కాదు. సమస్యలను సృష్టించే బుద్ధిఉన్న వనితా కాదు కానీ అత్తకోడళ్ళ మధ్య పొరపొచ్చాలు ఏర్పడుతాయి. సమస్యలు లేని ఇంట్లో సమస్యలు పుట్టుకొస్తాయి. చిలికి చిలికి గాలీవానలాగా అత్తకోడళ్ళు విడిపోయే దాకి పరిస్థితులు వస్తాయి. చివరకు యజమాని కల్పించుకుని వారి సమస్యలను పరిష్కారం చూపేదిశగా కథ ముగింపు నిస్తారు. కానీ నిజజీవితంలో అట్లాంటి సమస్యలు ఏర్పడితే సర్దుకుని పోయే మనస్తత్వం ఉన్నా ఒక్కోక్కపుడు అది పనిచేయదనిపిస్తుంది. దానికి కారణం కనపర్తి వరలక్ష్మమ్మ చెప్పినట్లు "మనుషులు ఎప్పుడూ తమరిని మించి ఊహించలేరు. తమకున్న లక్షణాలు ఇతరులకూ ఉన్నవనుకుంటారు. తమరిని మించిన మంచితనం ఇతరులకు ఉన్నదన్న విషయం మానవులు సహించరు. కనుకనే తానెంతో జగమంత అన్న సామెత వచ్చింది"[10] అనిపించక మానదు.

నేడు మనం చూసే అఘాయిత్యాలు, అమానుష చర్యలు, అత్యాచారాలు, దహనకాండలూ రూపుమాపాలంటే సాహితీలోకమే స్పందించాలి. రచయిత్రులు ఇలాంటి సమస్యల పరిష్కారానికి మార్గాలను చూపాలి. అన్ని రంగాల్లోకి ఎగబాకిన నేటి స్త్రీ ఆకాశంలో సగం కాదు ఆకాశమే హద్దుగా ఎదుగుతోంది. ఆ ఎదుగుదలలో పొడచూపే సమస్యలను మనసులోనే అణగదొక్కక నలుగురికీ తెలిసే విధంగా చేయాలి. పరిష్కారాన్ని వెతకాలి.

ఎక్కడైనా స్త్రీ తన కోసం కాకపోయినా తనవారికోసం తనను తాను హారతి కర్పూరం కరిగించుకుంటుంది. ఆ బలహీనతలను చూసిన అమానుష పురుషులు వారికి ఏదో ఆశలు చూపి వారిని లొంగదీసుకుంటారు. అటువంటి పరిస్థితులు నేడు కూడా ఉన్నాయి. ప్రతి పనిచేసే చోట ఇలాంటి మృగాలు లెక్కకు మించి కనిపిస్తూనే ఉన్నారు. ఆఫీసర్లల్లోనూ, మీడియా, సినిమా వంటి రంగాల్లో మసిపూసుకుని ఉండే నరమృగాలను ఏరిపారేయాలి. వారిచ్చే జీతానికో, లేక జీవితాలకో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:7(2), July, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఆశపడి తమ జీవితాలను అర్పణ చేయకూడదు. పస్తులున్నా పర్వాలేదు కానీ ఎవరికీ ఏ పడతి లొంగి పోదు అని చెప్పాలి. తిరగబడిన యువతిలో లాగా క్షణకాలం ఉండే ఐశ్వర్యాలకు దాసోహం అనకూడదు.అందుకే నేడు కూడా సంస్కరణలు ఇంకా కావాల్సే వస్తున్నాయి. సంస్కరణ నేపథ్యకథలను రచయిత్రులు ఇంకా ఇంకా చేయాలి. వాటిని అతి ప్రభావవంతమైన టీవీ, సినిమా,షోషల్‌మీడియా వంటి వాటిల్లో విరివిగా ప్రచారం చేయాలి. తోడుఅందించాల్సిన అవసరం ఉన్న మహిళలకు బాసటగా నిలవాలి. వారిని ఆ నరమృగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది కేవలం సంస్కరణాభిలాష ఉన్న రచయితలే కాదు ప్రతి మనిషి తన దృష్టిని సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.

**పాదసూచికలు**

1. ప్రభావతి కథ రచన భాస్కరమ్మ
2. ప్రథమ కలహం రచన భండారు అచ్చమాంబ
3. ప్రథమ కలహం రచన భండారు అచ్చమాంబ
4. నేధన్యనైతిని రచన దుర్గాబాయి దేశముఖ్
5. నేధన్యనైతిని రచన దుర్గాబాయి దేశముఖ్
6. జారిన మల్లెలు రచన శారదా అశోకవర్ధన్
7. తిరగబడిన యువతి రచన కె.పి.బాబు
8. తిరగబడిన యువతి రచన కె.పి.బాబు
9. అత్తగారి అసహనం రచన కనుపర్తి వరలక్ష్మమ్మ
10. అత్తగారి అసహనం రచన కనుపర్తి వరలక్ష్మమ్మ

ఉపయుక్త గ్రంథ సూచి

1. చలం స్త్రీవాదం – ఏటుకూరి బలరామమూర్తి
2. మాకు గోడలు లేవు – ఫెమినిజం అంటే
3. స్త్రీవాద ధోరణులు – సమకాలీన సాహిత్యం యువభారతి
4. సంప్రదాయ సాహిత్యం – స్త్రీ వాద దృక్పథం ఆచార్య కాత్యాయనీ విద్మహే
5. భారతీయ సంస్కృతిలో స్త్రీ – కత్తి పద్మాకర రావు
6. మార్క్సిజం –ఫెమినిజం ఓల్గా
7. స్వేచ్ఛ – ఓల్గా
8. జానకి విముక్తి – రంగనాయకమ్మ
9. స్త్రీ విముక్తి – మల్లాది సుబ్బమ్మ
10. కనపర్తి వరలక్ష్మమ్మ రచనలు
11. భండారు అచ్చమాంబ రచనలు
12. అబ్బూరి ఛాయాదేవి రచనలు
13. జానపద సాహిత్యంలో స్త్రీ వాదం